నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శనివారం 16 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 16, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 8



శుక్రవారం భీమ్‌గల్‌లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట బారులు తీరిన జనం



# ఈ-కేవైసీ పేరిట దోపిడీ




- అక్రమాలకు తెరలేపిన ఎల్‌పీజీ డీలర్లు
- ఉదయం నుంచే గ్యాస్ ఏజెన్సీల ఎదుట జనం బారులు
- ఇదే అదునుగా దోపిడీకి పాల్పడుతున్న కొందరు నిర్వాహకులు
- ఉచితంగా చేయాల్సిన ఈ-కేవైసీ ప్రక్రియకు డబ్బు లు వసూలు
- మరికొందరేమో బలవంతంగా గ్యాస్‌పైపులు అంటగడుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు.. మండిపడుతున్న ప్రజలు

**ఈ-కేవైసీ** ముసుగులో కొన్ని గ్యాస్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. అవసరం లేకపోయినా సిలిండర్ పైపులను అంటగడుతున్నాయి. అది కూడా నిర్ణీత ధరకన్నా రెట్టింపు డబ్బులు వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నాయి. వాస్తవానికి ఈ-కేవైసీ చేయడానికి నిర్దేశిత గడువేమీ లేదు. అయితే, ఈ నెలాఖరులోపు పూర్తి చేసుకుంటేనే రూ.500కు వంట గ్యాస్ పథకం వర్తిస్తుందన్న పుకార్లు షికార్లు చేశాయి. దీంతో వినియోగదారులు ఏజెన్సీల ఎదుట బారులు తీరుతున్నారు. ఇదే అదనుగా కొందరు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు దోపిడీకి తెరలేపారు. ఏజెన్సీల్లోనే ఉచితంగా చేయాల్సిన ఈ-కేవైసీ ప్రక్రియను మీసేవ నిర్వాహకులకు అప్పగించి డబ్బులు వసూలు చేయిస్తున్నారు. మరికొందరేమో నిర్బంధంగా గ్యాస్ పైపులను అంటగడుతూ విచ్చలవిడిగా దోచుకుంటున్నారు.

– బాల్కొండ, డిసెంబర్ 15

-వివరాలు 8 లో..

## వద్దన్నా.. పైపు ఇచ్చిండ్రు

ఐదు వందలకు సిలిండర్ ఇస్తారంటే కిసాన్‌నగర్ నుంచి బాల్కొండకు అచ్చిన. ఇక్కడ ఉన్న గ్యాస్ ఏజెన్సీ కాడ పొద్దుగాళ్ల నుంచి లైన్‌ల నిలవడ్డా. ఆధార్ కార్డు అడిగితే ఇచ్చిన. పని అయిపోయిందని 190 రూపాలు అడిగింద్రు. ఎందుకని వాళ్లను అడిగితే సిలిండర్ పైపు ఇస్తున్నామన్నారు. నాకు అద్దని చెప్పిన. అయినా ఆళ్లు ఇనలే. 190 రూపాలు తీసుకుని పైపు చేతుల పెట్టింద్రు.

- పల్లెపు లింబవ్వ, కిసాన్‌నగర్





కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఆటోలను నిలిపి ధర్నా చేస్తున్న డ్రైవర్లు

# ఆటోవాలా ఆందోళన

**మహిళలకు** ఉచిత బస్సు ప్రయాణమేమో కానీ తాము ఉపాధి కోల్పోతున్నామని ఆటోవాలాలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేసి తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటోడ్రైవర్లు శుక్రవారం నిరసనలు చేపట్టారు.

-లోపలి పేజీల్లో..

# ఎమ్మెల్యేల 'క్యాంప్' ఫైర్

**ఆర్‌అండ్‌బీ** అధికారులకు కొత్త తలనొప్పి మొదలైంది. నిజామాబాద్ అర్బన్, రూరల్ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల విషయంలో సరికొత్త సవాల్ వచ్చి పడింది. అధికారిక నివాసాలపై వాస్తు పేరిట పేచీ నెలకొనడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు.

– నిజామాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

3



రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

# మానిక్‌బండార్ తండాలో క్షుద్ర పూజలు

- అడ్డుకున్న తండావాసులు
- పూజలు చేస్తున్న వారిపై దాడి.. పోలీసుల లాఠీచార్జి
- నిలువరించే ప్రయత్నంలో ఏఎస్సైకి గాయాలు

-వివరాలు 3 లో..



మంత్రాలు చేస్తున్నాడని గ్రామస్తులు దేహశుద్ధి చేయడంతో గాయపడ్డ యువకుడు